క్రీడలతో మంచి భవిష్యత్

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): క్రీడలతో మంచి భవిష్యత్ ఉంటుందని సీఎం కప్‌లో యువత ఉత్సాహంగా పాల్గొనాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం కౌడిపల్లిలో సీఎం కప్ క్రీడాపోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రజల బాగుకోసం కృషి చేస్తున్నాడని, క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ కవిత అమర్‌సింగ్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రామాగౌడ్, ఎస్‌ఎంసీ చైర్మన్ జగన్, నాయకులు, నోడల్ అధికారి బాలరాజు, ఎంపీఓ వెంకటేశం, పీడీ రమేష్, పీఈటీలు రాజేందర్, మహిపాల్, పంచాయతీ కార్యదర్శులు క్రీడాకారులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో సీఎం కప్ క్రీడాపోటీలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ వినోద దుర్గారెడ్డి, వైస్ ఎంపీపీ విశ్వంభరస్వామి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు లక్ష్మీదుర్గరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ, సర్పంచ్‌లు, నాయకులు, కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): క్రీడల్లో రాణించే వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గోమారం ఉన్నత పాఠశాలలో సీఎం కప్ పోటీలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో తూప్రాన్ సీఐ శ్రీధర్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్య, ఎంపీటీసీ నర్సింహారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో సీఎం క్రీడా పోటీలను ప్రారంభించిన వారిలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దత్తు, రైతుబంధు అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, సర్పంచ్‌లు ప్రకాష్, అనంతరావు, ఎంపీటీసీలు, నోడల్ అధికారి విజయ్ కుమార్, హెచ్‌ఎం రామచంద్రాచారి, పీడీ నాగరాజు, పీఈటీలు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్: మండల కేంద్రం నిజాంపేటలో క్రీడా పోటీలను ప్రారంభించిన వారిలో మండల


చిలప్‌చెడ్(నర్సాపూర్): మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

ఎంపీపీ సిద్ధరాములు, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ ఎంపీఓ వెంకట నర్సింహారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వినయ్, బీఆర్‌ఎస్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండల స్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీల్లో మండల విన్నర్‌గా వడియారం జట్టు ఎంపిక అయ్యింది. మండల స్థాయి సీఎం కప్ పోటీలను ఎంపీపీ శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి, హెచ్‌ఎం రమేశ్, కోచ్ కరణం గణేశ్‌రవికుమార్, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రంలో సీఎం క్రీడా పోటీలను ప్రారంభించిన వారిలో దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్, ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి , ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ సయ్యద్, ఎస్‌ఐ ప్రవీణ్‌రెడ్డి, సర్పంచ్ అంజయ్య యాదవ్, ఫిజికల్ డైరెక్టర్ అశోక్ పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): రామాయంపేటలో సీఎం క్రీడా పోటీలను ప్రారంభించిన వారిలో మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి, ఎస్‌ఐ రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

నార్సింగి మండల కేంద్రంలో క్రీడాపోటీలను ప్రారంభించిన వారిలో ఎంపీపీ సబిత, జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, వల్లూరు సర్పంచ్‌లు, ఎంపీడీఓ ఆనందమేరి, నాయకులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో క్రీడాప్రాంగణంలో రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. గడా ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి, మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, ఎంపీపీ పురం నవనీత, తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


తూప్రాన్‌లో ..

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రీడా పోటీలను ప్రారంభించిన వారిలో ఎంపీపీ మంజుల, సర్పంచ్ సుజాత, కోనాపూర్ సర్పంచ్ రమేశ్, ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి, ఎంఈఓ నీలకంఠం, ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం మాసాయిపేట ఉన్నత పాఠశాలలో క్రీడాపోటీలను ప్రారంభించిన వారిలో తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, మాసాయిపేట సర్పంచ్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, తహసీల్దార్ మాలతి, సర్పంచ్‌లు, చేగుంట ఎస్‌ఐ ప్రకాశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(తూప్రాన్): మండల కేంద్రంలో క్రీడలను ప్రారంభించిన వారిలో ఎంపీపీ భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ మాధవి, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, తదితరులున్నారు.

తూప్రాన్: పట్టణంలో క్రీడ పోటీలను మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, ఆర్డీఓ శ్యాంప్రకాశ్ ప్రారంభించారు. ఎంపీడీఓ అరుంధతి, ఎస్‌ఐ సురేష్ కుమార్, కౌన్సిలర్లు, పీఈటీలు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): మండలంలో పోటీలను ప్రారంభించిన వారిలో ఎంపీడీఓ జగదీశ్వరాచారి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ మధుసూదన్, ఎంపీఓ లక్ష్మీకాంతరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


వెల్దుర్తి(తూప్రాన్): పోటీలను ప్రారంభిస్తున్న డీఎస్పీ యాదగిరిరెడ్డి


మనోహరాబాద్‌లో పోటీలను ప్రారంభిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి


రామాయంపేట(మెదక్): మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

కొనుగోలు కేంద్రంలో అధిక తూకం

ఆగ్రహంతో కొనుగోళ్లు నిలిపివేసిన రైతులు


కొనుగోళ్లు నిలిపివేసి, నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

అల్లాదుర్గం(మెదక్): వరి ధాన్యం బస్తాకు 3 కిలోలు ఎక్కువ తూకం చేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్తాకు రెండు కిలోల తరుగు తీసుకోవాల్సి ఉండగా, కిలో ఎక్కువ జోకడంతో రైతులు కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లు నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంఘటన మండల పరిధిలోని కాయిదంపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ధాన్యం కొనుగోలు కేంద్రంలో తరుగు, సంచి కలిపి రెండు కిలోలు ఎక్కువ తీసుకుంటున్నారు. అలాగే అదనంగా మరో కిలో తూకం ఎక్కువగా జోకడంతో రైతులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రైసు మిల్లర్లు 3 కిలోలు ఎక్కువ జోకితేనే ధాన్యం తీసుకుంటున్నారని, లేకుంటే తీసుకోమంటున్నట్లు కొనుగోలు కేంద్రం సిబ్బంది చెప్పారు. దీంతో రైతులు కొనుగోళ్లు నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

రేషన్ బియ్యం పంపిణీ చేయాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

అల్లాదుర్గం(మెదక్): 15 రోజులు దాటిన ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీ చేయడం లేదని, పేదల ఆకలిని దృష్టిలో ఉంచుకొని వెంటనే నాణ్యమైన రేషన్ బియ్యం సరఫరా చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బల్‌రాం డిమాండ్ చేశారు. సోమవారం అల్లాదుర్గం తహసీల్దార్ తులసీరాంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ నెల 1న రేషన్ బియ్యం పంపిణీ చేసే వారని, కొంత కాలంగా ఇష్టరాజ్యంగా పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ముక్కిపోయిన, జాలి పట్టిన బియ్యం తినలేక పేదలు తీవ్ర అవస్థలు పడుతున్నారని వాపోయారు. ఇప్పటికైన అధికారులు స్పందించి, రేషన్ బియ్యం పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దుర్గయ్య, సదానందం, మధార్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై ఆగ్రహం

టేక్మాల్ సర్వసభ్య సమావేశంలో అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల మండిపాటు



ఏఈని ప్రశ్నిస్తున్న జిల్లా కోఆప్షన్ సభ్యుడు యూసుఫ్

టేక్మాల్(మెదక్): విద్యుత్ సమస్యలతో గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నా.. పట్టించుకోవడం లేదని విద్యుత్ అధికారులపై సర్పంచ్ నాయికోటి సుప్రజా, జిల్లా కోఆప్షన్ సభ్యుడు యూసుఫ్ మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రం టేక్మాల్‌లో ఎంపీపీ చింత స్వప్న అధ్యక్షతన ఎంపీడీఓ భారతి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. కానీ ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంతో సమావేశం తూతూమంత్రంగా సాగింది. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ అధికారులు వైర్లకు ఆనే చెట్ల కొమ్మలు నరకాలే తప్పా పూర్తిగా చెట్లనే ఎలా నరుకుతారని మండిపడ్డారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొడగట్టులో మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా అవడంలేదని ఏఈకి పలు మార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఎంపీటీసీ నారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ లీకేజీల కారణంగా నీరు కలుషితం అవుతుందని పలుమార్లు దృష్టికి తీసుకువచ్చిన పరిష్కరించడం లేదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం 40కిలోల బస్తాలు జోకమని చెబితే 42కిలోలు జోకుతూ రెండు కిలలోకు తరుగు తీస్తున్నా మీరు పట్టించుకోవడంలేదని ఏఓ రాం ప్రసాద్‌ను ఎంపీటీసీ వాణి ప్రశ్నించారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గెజిటెడ్ సంతకాలు పెట్టడంలేదన్నారు. అధికారుల పనితీరుపై ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సరోజ, వైస్ ఎంపీపీ మంజులా, మండల కోఆప్షన్ మజహర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం


విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలంలోని రామంతాపూర్‌తండా ప్రాథమిక పాఠశాలలో జీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో కథలు, పద్యాలు, చిత్రలేఖనం, అర్థమెటిక్, రీజనింగ్, హిందీ, స్పోకెన్ ఇంగ్లీష్, చేతిరాత వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకు సంబంధించిన మెటీరియల్‌ను సోమవారం సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు అందజేశారు.

'పార్టీ మారగానే ఆరోపణలు చేయడం సరికాదు'


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

నర్సాపూర్: పార్టీ మారగానే అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులపై ఆరోపణలు చేయడం సరికాదని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. ఆయన పలువురు బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ... సీఎం కప్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి ప్రారంభించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అక్కడికి వచ్చి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతారెడ్డిలపై చేసిన ఆరోపణలను ఆయన పలువురు నాయకులతో కలిసి తీవ్రంగా ఖండించారు. ఆరు నెలల క్రితం వరకు నీవు మా పార్టీలోనే ఉన్న విషయాన్ని మరువద్దని ఆయన హితవు పలికారు. సమావేశంలో పార్టీ నాయకులు శివకుమార్, భిక్షపతి, నర్సింగ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం


మాట్లాడుతున్న ఎంపీపీ సిద్ధరాములు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రం నిజాంపేటలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సిద్ధరాములు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్లు మరమ్మతులు, సీసీ రోడ్లు వెంట వెంటనే పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ, వైద్యారోగ్య శాఖ, విద్యుత్, విద్య, మహిళా శిశు సంక్షేమ, మహిళా రుణాలపై సమావేశంలో చర్చించారు.

- మండలంలో మూడు దఫాలుగా అకాల వర్షాల కురిశాయి. దీంతో మండలంలో చాలా వరకు పంట నష్టం వాటిల్లింది. కావున ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో ఇప్పటి వరకు రెండు దఫాలుగా పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించారు. కానీ మూడో దఫాకు మాత్రం అధికారుల నుంచి సమాచారం లేకపోవడంతో ఇప్పటి వరకు నష్టపోయిన రైతుల వివరాలు సేకరించలేదని తెలిపారు. అధికారుల ఆదేశాల మేరకు వివరాలు సేకరిస్తామని వ్యవసాయ అధికారి శ్రీలత తెలిపారు.
- నందిగామ, తిప్పన్నగుల్ల గ్రామంలో ఈ మధ్య కాలంలో మహిళా రుణాల అవకతవల గురించి వెలుగులోకి వచ్చిన వాటి గురించి పట్టించుకోవడం లేదని మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అమరసేనారెడ్డి అన్నారు.
- మన ఊరు – మన బడిలో భాగంగా నిజాంపేట ఉన్నత పాఠశాలలో రూ.26 లక్షలు, ప్రాథమిక పాఠశాలలో రూ. 86లక్షలు నిధులు ఉన్నాయన్నారు. పాఠశాలలో తొందరలో పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు.

అనంతరం నిజాంపేట నుంచి బదిలీపై వెళ్ళిన ఎంపీడీఓ వెంకటలక్ష్మిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిద్దరాములు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు అమరసేనారెడ్డి, నర్సింహారెడ్డి, నర్సవ్వ, ఎంపీటీసీలు బాల్‌రెడ్డి, లద్ద సురేశ్, గుగ్‌లోత్ లలిత, డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, పంచాయితీ రాజ్ శాఖ ఏఈ శరత్ పవర్, ఈడబ్ల్యూఎస్ ఏఈ సంతోషి, మిషన్ భగీరథ ఏఈ భిక్షపతి, వైద్యాధికారి హరిప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీలత, కావేరి, నిజాంపేట పీఎసీఎస్ చైర్మన్ బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల అందజేత


విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ: క్రీడాకారులకు ఎల్లప్పుడు నా వంతు సాయం ఉంటుందని హరిత మిత్ర అవార్డు గ్రహీత, మాజీ కౌన్సిలర్ అనిల్‌కుమార్ అన్నారు. పట్టణంలోని తారక రామారావునగర్ కాలనీలో హౌసింగ్ బోర్డు ప్రీమియర్ లీగ్ క్రికెట్ సీజన్2 శనివారం ప్రారంభమైంది. హెచ్‌పీఎల్ లీగ్‌లో 5 టీంలు పాల్గొన్నాయి. ఆదివారం రోజున ఉత్కంఠ భరితంగా హోరాహోరీగా మ్యాచ్‌లు జరిగాయి. ఫైనల్స్‌లో ప్రదీప్ టీమ్ విన్నర్ కప్‌ను గెలుచుకోగా కెప్టెన్ సాయికుమార్ టీం రన్నర్ టీంగా నిలిచారు. ఆదివారం రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇరు జట్ల కెప్టెలకు కప్‌లను అందజేశారు. అలాగే ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

నీ చదువు బాధ్యత నాదే

పదో తరగతి టాపర్‌కు ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి హామీ

పాపన్నపేట(మెదక్): ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో మండలంలో టాపర్‌గా నిలిచిన దివ్య చదువుకు అయ్యే ఖర్చంతా తానే భరిస్తానని ఎమ్మెల్సీ, కేసీఆర్ రాజకీయ కార్యదర్శి శేరి సుభాష్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం దివ్యను సన్మానించి, ఆర్థిక సాయాన్ని అందించారు. పై చదువులకు అయ్యే ఖర్చంతా తానే భరిస్తానని పేర్కొన్నారు. ఎన్ని సమస్యలు వచ్చిన చదువుల్లో రాణించిన దివ్యను అభినందించారు.

హెల్మెట్‌ల పంపిణీ


హెల్మెట్‌లను పంపిణీ చేస్తున్న రేణుకుమార్

మనోహరాబాద్(తూప్రాన్): నిత్యం వాహన ప్రయాణం చేసే జర్నలిస్టులకు జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు రేణుకుమార్ హెల్మెట్‌లను అందజేశారు. సోమవారం మనోహరాబాద్‌లో మండల జర్నలిస్టులకు తన పుట్టిన రోజును పురస్కరించుకొని హెల్మెట్‌లను అందజేశారు. అంతకు ముందు రేణుకుమార్ పుట్టిన రోజు కావడంతో మండలంలోని అతిథి గెస్ట్‌హౌస్‌లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి కేక్ కట్ చేయించారు. ఈ కార్యకక్రమంలో శివ్వంపేట్ జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, పీఎసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, తదితర నాయకులున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ చేయూత



శివ్వంపేట(నర్సాపూర్): పేదింటి కుటుంబాలకు జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, ఆర్థిక సాయం అందజేశారు. తుక్యా తండాకు చెందిన యువతి వివాహానికి రూ.10 వేలు, చిన్నగొట్టిముక్లలో ముస్లిం యువతి పెళ్లికి రూ.5 వేలు సోమవారం అందజేశారు. సామ్య తండాకు చెందిన ఈశ్వర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. పిల్లుట్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు బండారి గంగాధర్ పలు కుటుంబాల పెళ్లిలకు ఆర్థికసాయంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు.

◆ పుస్తెమెట్టెలు అందజేత



పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రానికి చెందిన పేద కుటుంబం బొగ్గుల సాయిలు కుమారుడు రాజు వివాహానికి విగ్రాం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్, కేంద్ర ఎఫ్‌సీఐ మాజీ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ దంపతులు పుస్తెమెట్టెలు అందజేశారు. ట్రస్ట్ పేదలకు ఆర్థిక సాయంతో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో చేనేత సహకార సంఘం మాజీ చైర్మన్ మహంకాళి కృష్ణమూర్తితదితరులున్నారు.

◆ అందుబాటులో విత్తనాలు, ఎరువులు

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలోని ఆగ్రో సేవా కేంద్రంలో వానాకాలం పంటకు అవసరమైన ఎరువులు, పచ్చి రొట్టె విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. అవసరమైన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో పాటు ఫోన్ నెంబర్‌తో స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

◆ మోటారు మరమ్మతులు చేపట్టడం లేదు

శివ్వంపేట(నర్సాపూర్): సింగిల్‌ఫేజ్ మోటారు పాడైపోయి నెలల గడుస్తున్నా.. గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని 12వ వార్డు సభ్యుడు ఇసుగారి శ్రీనివాస్ ఆరోపించారు. 12వ వార్డులో మోటారు కాలిపోయిన విషయం సర్పంచ్, కార్యదర్శికి పలుమార్లు చెప్పిన రిపేరు చేయించడంలేదని వాపోయారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి మోటారుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు.

◆ బదిలీపై మండలానికి ఇద్దరు కార్యదర్శులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలో బదిలీపై ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు నియామకం అయినట్లు ఎంపీడీఓ శశిప్రభ సోమవారం తెలిపారు. మండల కేంద్రం చిలప్‌చెడ్‌కు కృష్ణ, సోమక్కపేట్‌కు నరేశ్ పంచాయతీ కార్యదర్శులు నియామకం కాగా బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు చిలప్‌చెడ్‌లో నాగరాజు, సోమక్కపేటలో భూమేశ్ విధులు నిర్వర్తించారు. ఇప్పుడు శివ్వంపేట మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారని ఎంపీడీఓ చెప్పారు.

◆ పరామర్శ

నిజాంపేట(మెదక్): మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని గుండె సమస్యతో బాధపడుతుంది. బాలికకు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సహకారంతో వారం రోజుల క్రితం ఆపరేషన్ చేయించారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను సోమవారం జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ పరామర్శించారు. బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

తూప్రాన్: పట్టణానికి చెందిన మల్లమ్మకు సోమవారం రూ.40 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ అందజేశారు.

◆ ఘనంగా మడేశ్వర ఆలయ ఉత్సవాలు

రామాయంపేట(మెదక్): రామాయంపేటలోని మల్లెచెరువు కట్టపై కొలువైన మడేశ్వర ఆలయ ఉత్సవాలు సోమవారం కొనసాగాయి. డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఉత్సవాలకు హాజరయ్యారు. ఈ సందరభంగా ఆలయ నిర్వాహకులు తిరుపతిరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్యాంరెడ్డి, పట్టణాధ్యక్షుడు యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్ అనిల్‌కుమార్, రజక సంఘం సభ్యులు ఉన్నారు. అంతకు ముందు మైనంపల్లి సోషల్ సర్వీసెస్ చైర్మన్ మైనంపల్లి రోహిత్, కార్యకర్తలు, పాల్గొన్నారు.

◆ ఎఫ్‌ఎస్‌టీ ప్లాంట్ స్థల పరిశీలన

నర్సాపూర్‌రూరల్: నర్సాపూర్ పరిధిలో 5కేఎల్‌డీ సామర్థ్యం గల ఎఫ్‌ఎస్టీ ప్లాంట్‌ను రూ.60లక్షలతో నిర్మించనున్నారు. ఈ నిర్మాణ పనుల టెండర్ పొందిన రివాల్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యంతో కలిసి మున్సిపల్ కమిషనర్ గోపాలకృష్ణ డంప్‌యార్డు వద్ద స్థలాన్ని పరిశీలించారు.

క్లుప్తంగా

పానాది రోడ్డు తొలగింపు



శివ్వంపేట(నర్సాపూర్): పురాతన కాలం నాటి పానాది మట్టి రోడ్డుని తొలగించిన సంఘటన మండలంలోని దంతన్‌పల్లి గ్రామ పంచాయతీలో చోటు చేసుకుంది. కొంతన్‌పల్లి నుంచి వ్యవసాయ పొలాల మీదుగా తూప్రాన్ – వెల్దుర్తి ప్రధాన రోడ్డుకు వెళ్లే పనాది రోడ్డుని కొంతభాగం ఓ వ్యవసాయ క్షేత్రం వద్ద తొలగించారు. గతంలో ఈ పానాది రోడ్డుని జాతీయ ఉపాధి హామీ పథకంలో మట్టి పనులు నిర్వహించారు. రియల్ ఎస్టేట్‌లో భాగంగా పానాది గుండా ఉన్న రోడ్డుని తొలిగించి మరో పక్క నుంచి వేసేందుకు గాను జేసీబీతో మట్టిరోడ్డుని తొలగించారు. ఈ విషయం గురించి ఎంపీడీఓ నవీన్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, పానాది రోడ్డు తొలగింపుపై విచారణ చేసి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆలయాల సంరక్షణ అందరి బాధ్యత

మనోహరాబాద్(తూప్రాన్): గ్రామాల్లో దేవాలయాలను సంక్షించుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, ఆధ్యాత్మికత ఉన్నప్పుడే ప్రశాంత జీవనం ఉంటుందని శివ్వంపేట జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. సోమవారం మండలంలోని గౌతోజీగూడెం గ్రామంలో హనుమాన్ దేవాలయం స్లాబ్ శిథిలావస్థకు రావడంతో గ్రామస్తులు నూతన స్లాబ్, మరమ్మతు పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణుకుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


చెక్కు అందజేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

పెద్దశంకరంపేట(మెదక్): దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని మాద్వెట్‌పల్లి గ్రామానికి చెందిన తలారి రాములుకు ఐసీడీఎస్(దివ్యాంగుల సంక్షేమ శాఖ) నుంచి 100 శాతం సబ్సిడీతో మంజూరైన రూ.50 వేల చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా, సర్పంచ్ రమ్య తదితరులున్నారు.

50వ రోజుకు చేరిన దీక్షలు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధన కోసం రామాయంపేటలో అఖిలపక్షం ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలు సోమవారం నాటికి 50వ రోజుకు చేరుకున్నాయి. యువజన సంఘాలు, వ్యాపార వర్గాల వారు, కుల సంఘాల ప్రతినిధులు వంతులవారీగా దీక్షలో కూర్చుంటున్నారు. డివిజన్ ఏర్పాటయ్యే వరకు విశ్రమించమని హెచ్చరించారు.

బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ తహసీల్దార్

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా ఆర్ ప్రభాకర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో పని చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ గంగ ప్రసాద్ బదిలీపై పాపన్నపేట మండలానికి బదిలీ అయ్యారు. నార్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ బదిలీపై నిజాంపేటకు వచ్చారు.

'కాంగ్రెస్‌ను గెలిపిస్తే చేగుంట అభివృద్ధి'

చేగుంట(తూప్రాన్): కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే చేగుంట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయిస్తానని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం చేగుంటలో ఆత్మగౌరవ యాత్రను నిర్వహించిన శ్రీనివాస్‌రెడ్డి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఐడీ కార్డుల పంపిణీ


ఐడీ కార్డులను అందజేస్తున్న కమిషనర్ మోహన్

తూప్రాన్: మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు, వాటర్ మెన్‌లకు గుర్తింపు కార్డులను మున్సిపల్ కమిషనర్ మోహన్ సోమవారం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, మేనేజర్ రఘువరన్ పాల్గొన్నారు.